శ్రీమతి ఎస్. రంజన్ బీ

ఆ రోజు భాగ్యలక్ష్మి మనస్సు బ్రాడీపేట సెంటరులా వుంది. గుంటూరులోని బ్రాడీపేట సెంటరు ఎప్పుడూ కిటకిట లాడుతూనే వుంటుంది. పొద్దుటకాలం వేళలో సరుకులే మరీను.

భాగ్యలక్ష్మి భవిష్యత్తును గురించి ఆలోచిస్తోంది! ముప్యంగా తన బిడ్డల భవిష్యత్తు గురించి. ఆరంగుళం లోతుకు పారుతున్న కళ్ళలో జరుగుతున్న ఆటలు దాచుకుంది. కిడికిలి మించని చిన్న గుండెలో నిండిన వింగేగ కోర్కెలు భద్రపరిచింది. భాగ్యలక్ష్మికి అందరి స్త్రీలలానే మనసు వుంది. మనుషుల వుంది. కాని ఆధునిక యుగంలో ఆడంబరంగా, నాజూకుగా జీవించాలంటే 'మనీ కావాలికదా!' మనీ లేకపోవడం, అందువల్ల ఓసామాన్యుని గుమాస్తా కాపుపలసి వచ్చిన స్త్రీల జాబితాలో చేరలేకపోయింది.

పాపం! భాగ్యలక్ష్మి వాలిపోరాలు అయినవి ఆమె మనస్సు పట్టులోని పదిపేసినంతగా వత్తిడి భవనం కంటె ఎత్తులో వుంది కనిపించే అంతస్తులకే ప్రాధాన్యం ఇచ్చే యీ రోజులలో కనిపించని అంతస్తులకు విలువెక్కడిది?

ఏవుగా పెరిగిన గులాబీ మొక్కలను నాజూకుగా ఎంగి నీరుపోస్తున్న ఎదురింటి శారద భాగ్యలక్ష్మి దృష్టిలో పడింది. శారద ఇద్దరు కాక ఆపేరు భార్య. ఆమె ప్రతి రోజూ ఎంతో నాజూకుగా సింగారించుకొని పని గట్టుకుని వెళ్ళుకు నీళు పోయటం, పాసేటప్పుడు ఆమెలోని హావభావాలను గమనించి నిట్టూర్పులు విడవడం భాగ్యలక్ష్మికి బాగా అలవాటైపోయింది.

"శారద ఎంత అదృష్టవంతురాలో!" భాగ్యలక్ష్మి పెదవులు ఆప్రయత్నంగానే గొణిగాయి. ఒడలంతా కళ్ళుచేసుకొనిశారద సిరి సంపదలను మెచ్చుకోవటమూ, అలాగే కిటికీ దగ్గర నిలబడి పోయిన లక్ష్మి "ఆమ్మా! ఆకలేస్తోందే! అన్నం పెట్టవా?" అని దీనంగా అడుగుతూ పైట లాగుతున్నకొడుకువైపు ఎర్రగా తరిగిన స్త్రీలలోని అసహ్యత తనంతటిని తన కళ్ళలోనే కేంద్రీకరించి పారీ చంటి వాడివైపు చూచింది.

చీకట్లో చీకటి వ్యాపారమ్ని లాభాల్లా మయూరకోటున్నభాగ్యలక్ష్మి యింకా పాయ్యు వెళిగిన లేదు. కారణం యింట్లో బియ్యం నిండు కోటమే!

తల్లి నిస్సహాయ స్థితిని గుర్తించినట్లు రాంబాబు, సీత పైట వరండాలో కుదార్చాదను మరిచి పోవాలనే పుద్దేశ్యంతో అక్కాలు,యింగ్లీషు పాటం బిగ్గరగ చదువుకొంటున్నారు.

"వంటవాడికడుపుఆకలికిఆపుతారుగాని మనటు భాగ్యలక్ష్మి గమనిస్తూనేవుంది. ప్రొద్దుటగుక్కెడు పాలు త్రాగినంతమాత్రాన ఆకలికెలాపుండ గలుగుతాడు? పెద్దది తానే పుండలేకపోతోంది! పాపం! రాంబాబు, సీత ఎలా పుండ గలిగారో! పది గంటలకు ఆఫీసుకువెళ్ళినవారు యింతవరకూ రాలేదేమిటబ్బా!" ఆలోచనతో లక్ష్మి మనస్సు కుతకుత లాడిపోతోంది!

"ఆకలే!" మరల వంటవాడి దీనవాణి! లాలింపు దోరణిలో "చూడువాన్నా! వాన్నగారు యిప్పుడే చెప్పేస్తారు. ఎంచేక్కా మనం అన్నం, పప్పు పులుసు చేసికొని తిందాం. రోపేనో నీకిష్టమైన పాయసం చేసికుందాం సరేనా?" పనివాడి హృదయంలో రేపు పై ఆశను నింపుతూ కళ్ళు త్రిప్పుతూ చెప్పుకు పోతూవుంటే వంటవాడు చికాకుతో "నాకు పాయసం వద్దు. ఏమీ వద్దు. నాకిప్పుడే అన్నం కావాలి!" అంటూ కానిరాగం మొదలు పెట్టాడు.

గానులో పడిన పెరుకు ముక్కలా నలుగుతోంది భాగ్యలక్ష్మి గుండె! ఆకలి ఆవేశానికి తోడుపుట్టువు. ఆలోచనలకు విచక్షణా జ్ఞానాన్ని నశింప జేస్తుంది. ఆనందాన్ని హరింప జేస్తుంది. ప్రాణ టి నుండి ఒత్తి కడుపుతో, కొండంత వేదనతో నలిపివేస్తున్న భాగ్యలక్ష్మి సహనాన్ని కోల్పోయి వంటవాడి వెంట వెళ్ళు మనిపించింది. ఆ దెబ్బతో వాడి గొంతు తారాస్థాయి నందుకుంది. అక్కి వంటవాడ్ని పక్కన జేర్చుక్కని కుళ్ళు కుళ్ళు ఏడ్చింది.

అప్పుడే ఏడు దాటింది. విశ్వవాధం జాడ లేదు. పోటలో వచ్చిన లక్ష్మి ఆశగ వీధివైపు చూస్తూనే వుంది. అంతలో ఎదురింటి తాయారమ్మకొడుకు బొజ్జనిండా అన్నంతిని చక్రకేలిపండు తింటూ చదువుకొంటున్న రాంబాబు, సీతల దగ్గరకు వచ్చి కూర్చోవటం గమనించిన మూడేళ్ళ రంటివాడు చరచర నడుచు వచ్చి వాడిచేతిలోనండు అమాంతంగా శాక్కుని నోటిలో కుక్కేసుకున్నాడు. ఆ దృశ్యం చూచి భాగ్యలక్ష్మి మ్రాన్పడిపోయిన లోలోపల వాడిన్ద ఆకలి కొంచెం తీరుతుందికో!" అనుకుంది. ఊ...తనకెంత స్వార్థం! మాతృమూర్తి. యెవ్వుండ బలవంతంగా మరో బిడ్డ చేతిలోని పండును తన బిడ్డ లాక్కుంటే చూస్తూ వూరుకోవటం ఎంత నైచ్యము! స్వార్థత్యాగ సమ్మేళనమే మాతృహృదయం కాబోలు!" అరుపూగా నిట్టూర్చింది భాగ్యలక్ష్మి.

అటువంటి సంఘటనే మరెప్పుడైనా జరిగినట్లయితే వంటవాడ్ని దండించి వుండేదే! కాని యీ రోజులా చేయలేకపోయింది. అంటే ఆమె హృదయంలో ఆకలిపోరిట స్వార్థం పేరుకు పోయింది. భాగ్యలక్ష్మి మనస్సు చిక్కులుపడిన దారవు వుండలా మొదలు చివర లేని ఆలోచనలతో నలిగి పోయింది. ఆ రాత్రి లక్ష్మికి నిద్ర లేదు. రాంబాబు, సీత ఆకలితో నిద్ర పట్టక అటు యిటు కొట్టుకొంటూ నిద్ర పోలేక పోతున్నారు.

సీత మాటిమాటికి లేచి మంచినీళ్ళుత్రాగి వచ్చి ఖాళ్ళుళకు ఈ స్నేహితురాలు గుర్తుకు వచ్చుంది? ఎలా ఉందోకదా! ఎప్పుడో అక్కడ ఎదురుగా వున్న చూడు ఎంతో కష్టమా? ఏ ఒక్కత్తీ వచ్చినదే లేదు నైనా నీకు నిరాశేదే!" స్వర్గ వర్ధన కురిపిస్తూ ఎక్కడ గదిలోకి లిసెళ్ళి నిద్ర పోయింది భాగ్య లక్ష్మి.

లక్ష్మి కుటుంబ పరిస్థితులు తలచినప్పుడు ఆలోచనా పొదన్యానికి స్నేహ హృదయానికి ఉక్కిరి బిక్కిరైపోయింది "అబ్బ! దుర్మం పరిస్థితులలో ఉండి కూడా తన నెలా ఆదరించ గలుగుతుంది? ఎంత గుండె నిబ్బరం! మాటలకి ఎంత సొమ్ము! భాగ్యలక్ష్మికళ్ళలోకి నిశితంగా చూస్తూ అనుకొంటుంటే "ఏమిటే నా మొహాన ఏమైనా బొమ్మలాడుతున్నాయా? ఎందు కలాచూస్తావు?" అన్నది కమల కళ్ళలోకి సూడ కుండానే

"అది గాదే! యిల్లంతా యింత నిశ్శబ్దంగా వున్నదే! అన్నయ్య లేరా? ఎక్కడకు వెళ్ళారు" అన్నది పళ్ళ బుట్టను ముందుకు తోస్తూ... "ఏన్నో కాంపుకు వెళ్ళారు. అనుకోకుండానే అబద్ధ మాడేసింది పలల ..పిల్ల .ంయ్యడే నిద్ర పోయారు." అన్నది ఏదో, తడబడుతూ తప్పనను దాస్తున్నట్లు...

అప్పింటినీ గమనించిన కమల లక్ష్మి భుజం పైన చెయ్యి వేసి ఆదేదన, ఆకలి, దాయాలన కోపటం ఆత్మవంచన చేసికున్నట్లే అవుతుంది. నన్నాక పరాయి వ్యక్తిగా భావించి కుటుంబ విషయాలు దాస్తున్నావంటే నేనెంత బాధపడుతున్నానో తెలుసా? నీ బాధ నినే అర్థాత ఆర్థిక సహాయంతో ఆత్మీయురాలిని అదుకో, వాలనే మనసునాకు లేదనుకున్నావా?" "మాటిగా చూస్తూ ప్రశ్నించింది. "స్నేహానికి—. డబ్బుకూ ఎప్పుడూ పొంతన వుండ కూడదు అది మనసుకు మనసుకు వారధి కాకూడదు. ఎవరైనా ఒక్కరోజైతె ఆదుకోగలరు గాని రోజూ ఆదుకోవడం, ఇతరుల నుండి ప్రతిదీ ఆశించడం మనిషి సౌజన్యానికే గొడ్డలిపెట్టు. మంచి తనానికేముచ్చ లాంటిది. నీవు నాకత్యంత సన్నిహితురాలవి. కనుక యీ విషయాలన్నీ చెబుతున్నాను. మరేమీఅనుకోకు! ఆధునిక యుగంలో స్నేహం నిలుపుకోవాలంటే ఆర్థిక సహాయం కోరకుండ వుండాలి! అలాన్న హోదాగల భర్తకు భార్యనై యుండి ఒక సామాన్య స్నేహితురాలిని ఎంతో దూరంనుండి యీ మారుమూల యింటికి రావటంలోనే నీ స్నేహ హృదయం అర్థంలో ప్రతిబింబంలా కన్పిస్తుంది! అంతకన్నా యింకేం కావాలి! అందుకు నేనెంతో కృతజ్ఞురాలను!" అన్నది ఎంతో ఆవేశంగా మమత విండిన హృదయంతో అప్పటికే భాగ్యలక్ష్మి కళ్ళన్నీ నీటితో నిండి పోయాయి. అవి బాధకు నిదర్శనాలో, వృద్ధమైన స్నేహ హృదయాన్ని కనుగొన్నందుకు కలిగిన పరవశపు తుంపరలో! చెప్పలేం!

లక్ష్మి ప్రక్కనే మరింత దగ్గరగా జరిగి కూర్చుంటూ "చూడు! భాగ్యా! నీమనస్సువాకు తెలుసు! మమతకు—మంచితనానికి నిలయమైన నీ మనస్సులో 'మనీ'కి స్థానంలేదని. కాని మారుతున్న కాలంలో మంచితనం మమతల విలువలు పడిపోయి 'మనీ'కి ఎంత అ పూర్వస్థానముందో నీవు పరికించి చూడ గలిగితే! 'మనీ'ముందు మమతా మాధుర్యాలు తలలెగ్గవంకుంటున్నాయి. అన్నయ్యగారు వచ్చాక మరల యుద్ధపుగాని యీ యాభై రూపాయలు ఖర్చులకు పుంచు!" అన్నది డబ్బును చేతిలో పెట్టి బోతూ.....

లక్ష్మి డబ్బు వైపు పురుగను చూచినట్లు చూచింది. "కమలా! నీ ఔదార్యానికి నా జోహార్లు! కాని నాకా డబ్బు వద్దు. స్నేహంలోని స్వచ్ఛతను మింగి వేసే యీ డబ్బును యింకెప్పుడూ నాకివ్వటానికి ప్రయత్నించకు ఇలా అంటున్నందుకు క్షమించు. వారు యీ రాత్రికి తప్పక వస్తారు. మాలాంటి వారు ఆర్థిక బాధలు అనుభవించటం క్రొత్తేమీ కాదు. మాకిది అలవాటే! ఎంత మంది సహాయం చేసినా యివి తీరేవి కావు. బంగారంకన్నా విలువైన నీ స్నేహ హృదయం ఎప్పుడూ యిలాగే వాడిపోకుండా చూపితే అంతే చాలు! అంత కన్నా విన్నేమీ ఆశించను! ఆశించను" కుళ్ళి కుళ్ళి యేడ్చింది.

"చ పూరుకోవే! లోన ఎన్ని బాధలున్నా పైకి ఆనందంగా వంతోషంగావుండాలనే నీవే యింత దిగ జారిపోతావేమిటి? ఒకానొకప్పుడు నేను బాధలలో వుంటే నీవెంత ధైర్యం నూరి పోసావోమర్చి పోయావా? పరిస్థితులఒరలోనలిగి నలిగి యింత బేలవై పోయినందుకు నాకెంతో బాధగా వుంది. పోనీలే! యీ కష్టాలెప్పుడూ వుండవేభాగ్యమూ! వెన్నెల రోజులు రాక పోతాయా? వెతలు తీరక పోతాయా? ఆనందంగా ధైర్యంగ వుండటం నేర్చుకో" అంటూ పసిపిల్లలా లాలిస్తూ కంటినీరు [illegible] కమల.

[illegible] తిరిగే కమలలోని స్త్రీ హృదయానికి భాగ్యలక్ష్మి హృదయం ద్రవించింది. [illegible] అంతస్థులలో వున్న అంతరాత్మల [illegible] తెలుసికొని ఆత్మీయత కుమ్మరించే [illegible] కూడా [illegible]కు. అందుకు కమలే [illegible]....నిజంగా నేనెంత [illegible]ల విలువ తెలిసినవారికి [illegible]ల విలువ తెలియ [illegible]దిగిచే దానను. నిజంగా [illegible] అని తలపోస్తూనే [illegible]ందంగా వుండమంటావు! [illegible]భయం కరంగ విష సర్పాల వలె [illegible] చేస్తున్న సమస్యలకు తోడు ఆకలి [illegible]లాంటి ఆకలి తోడైనప్పుడు ఆనందం ఎలా వస్తుందంటావు? ఆనందం వాలాంటి అందునా సామాన్య స్త్రీలకు అందనివస్తువే సుమా! ఆధునిక యుగంలో మధ్య తరగతి వారికి ఆనందం గగన కుసుమమే" చాల నిశ్శబ్దంగా ఏదో సత్యం కనుగొన్నట్లుగా పలికింది లక్ష్మి.

అప్పటికే సంధ్య వెలుగులు కాషాయాంధనిబాహులా లోకాన్ని కౌగిలిలోకి తీసికొంటున్నాయి. లోకమంతా ఎంతో కోలాహలంగా సాగిపోతోంది. కమల వెళ్ళి అంగంటయినా అయిన సల సుండి దూరం కాలేకపోతుంది లక్ష్మి. పిల్లలు "ఆకలే" అంటూ ఒకటే గోల. వీధి వైపు ఆశగా భర్తకై నిరీక్షించటం మానుకోలేదు లక్ష్మి ఆరు గంటలయింది...ఏడయింది. బాధలకు బంధాలకు దూరంగా సుదూరంగా పిరికి వానిగ అసమర్థునిగా భర్త పారిపోయాడన్న విషయం తెలియని లక్ష్మి అలాగే వీధి వైపు చూస్తోంది—పాపం భాగ్యలక్ష్మి! పాపం! సామాన్య స్త్రీ!

గ్రహస్థితి

గ్రహస్థితి :— శని వృషభంలో, కేతువు కర్కాటకంలో, రవి బుధ శుక్ర గురులు వృశ్చికంలో, రాహువు మకరంలో, కుజుడు కుంభంలో, చంద్రుడు కన్య తులా వృశ్చిక రాసులలో.

ఈవారము వేరుశనగవవ్వు మానె ధరలు పెరిగి వుంటవి.

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1 పా.)

ఈవారము బుధ శుక్ర కుజులు అనుకూలురు. మీకు అంతశ్శత్రువులున్నా దైవ బలంవల్ల మీ జోలికి ఎవ్వరూ రాలేరు. మాతృకక్కు అవారోగ్యలుండవచ్చు. మీ ఆర్థిక వ్యవహార రంగాల్లో పరిస్థితులు గతంకంటే కొంత మేలుగా వుంటవి. ఋణ దాతల వత్తిడులు మాత్రం కొంచెం తగ్గుతవి. మీ పేరు ప్రతిష్టలకు భంగమొస్తుందనే భయంలేదు. ధైర్యంగా వుంటే అన్నీ అవే సమ్మతిమీద కలిస్కారమవుతవి. మిత్రులవల్ల అధికారవర్గం వల్ల జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. మధ్య మధ్య మీ పేరు వచ్చే సూచనలున్నాయి. శ్రమతోకూడిన ప్రయాణాలున్నా లాభిస్తవి. స్పెక్యులేషనుకు సామాన్యం.

వృషభం

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి మృ 1, 2పా)

ఈ వారము గురు కేతువులు, వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలం. ఈవారం మధ్యనుండి కొంచెం ఒరుతో వ్యవహరించగలిగితే మీకు ప్రత్యక్షంగా జరిగే ఇబ్బందులు ఏమీ వుండవు. శత్రువులు మీ పేరు ప్రతిష్టలు కలుషితం చేయాలనుకున్నా నష్టమేమీ రాదు. వృత్తి వుద్యోగాల్లో ఆర్థిక పరిస్థితులు బాగానే వుంటవి. ప్రయాణాల్లోనూ, ప్రసంగాల్లోనూ మెలకువ చాలా అవసరం. ఆవేశాలు పడి నలుగురిలో తేలిక పడకండి. ఆర్థిక ఇబ్బందులు ఏమీ వుండవు. సమయానికి ఏదోవిధంగా నర్దుబాటు చేసుకోగలుగుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

మిథునం

(మృ. 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1,2, 3పా)

ఈవారము రవి బుధులు అనుకూలురు. సామాన్యమైన కాలం. మీవృత్తి వుద్యోగాలకు సంబంధించిన ఆర్థిక చికాకులు మధ్య మధ్య కొంత అశాంతి కలిగిస్తవి. మీరు పరులతో ప్రసంగించేటప్పుడు తొందర పాటువల్ల తగాదాలు రాకుండా చూచుకోవాలి. జాగ్రత్తగా ప్రసంగించటం మంచిది. ఆదాయం పంచిన ఖర్చులు మధ్య మధ్య బాధలు చేయటం తప్పదు. మధ్య మధ్య ఆనారోగ్యానికు గురి కావలసి వస్తుంది. ప్రయాణాలలయందు జాగ్రత్త అవసరం. ఉద్యోగులు అధికారి వర్గం మంచిగా వ్యవహరించుకుంటూ పోవాలి. కొంచెం సహనంతో కాలక్షేపం చేస్తూ వుండండి. తగాదా వ్యవహారాల్లో తల దూర్చ కండి. స్పెక్యులేషన్ లాభించదు.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈవారము గురు శుక్ర శనులు అనుకూలురు. మీ శత్రువులు మీకు లొంగి ప్రవర్తించే కాలం. లోగడరాజీ మార్గంగా జరుగని వ్యవహారాలు ఈవారం మధ్యనుండి పరిష్కార మార్గంకు వచ్చే సూచనలున్నాయి దైవం మీయందున్నాడు అన్ని విషయాల్లోనూ రక్షిస్తూ వుంటాడు. మీరనుకున్న పనులన్నీ నిధానంగా నిర్విఘ్నంగా వెరవేరుతవి. కళా సాహిత్య రాజకీయ రంగాల్లో మీ పేరు ప్రతిష్టలు బాగా రాణించుతవి. మీ ధైర్య ఉత్సాహాలు మిమ్ము లను నలుగురిలో గౌరవింప జేస్తవి. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు క్రమాభివృద్ధి జెందుతవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారము బుధ శుక్ర రాహువులు, వారం మధ్యవరకు రవిన్నీ అనుకూలము. అన్ని విధాల జాగరూకతను సూచిస్తుంది. ఆరోగ్య ఆర్థిక కుటుంబ విషయాలలో పత్తిడి, క్లిష్ట పరిస్థితి వుండినప్పటికీ దైవానుగ్రహంవల్ల మీ ధైర్య సాహసాలవల్ల తేలికగా బయటపడగలరు. కుటుంబ, ఆరోగ్యాల పట్ల కొంచెం శ్రద్ధ వహించండి. వ్యాపార ఉద్యోగాల్లో కొంచెం మెలకువతో వ్యవహరించగలిగితే లాభించగలరు. మీ పనులు మీరు సక్రమంగా నిర్వహించుకుంటూ వెడితే ధైర్యం మిమ్ములను కాపాడుతుంది. ఆవేశాలు కొంచెం తగ్గించుకోండి. శాంతంతో కృషి చేయండి ప్రయాణాలున్నా లాభిస్తవి. స్పెక్యులేషన్. సామాన్యం.

కన్య

(ఉ. 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.)

ఈవారము రవి శుక్ర కుజ కేతువులు అనుకూలురు. మీరు తలపెట్టిన కార్యాలు ప్రయాసలు కొంచెం ఖర్చుతోనూ, శ్రమతోనూ నిరాటంకంగా సాగిపోతవి. కాని ప్రయాణాలలయందు జాగ్రత్త అవసరం. మీ ఖర్చు సంఘంలో బాగా ప్రశంసింపబడుతుంది. వృత్తి ఉద్యోగాల గతంలోగా కంటె కొంత నయం. సాంఘిక రాజకీయాల్లో ప్రస్తుతానికి తల దూర్చకండి. కుటుంబంలో మధ్య మధ్య ఆనారోగ్యాలు తప్పవు. ఋణ దాతలు బాగా వుంటవి. ప్రసంగాల్లో జాగ్రత్త వహించాలి. తగాదా వ్యవహారాల్లో గాని, తులలకు పోటాలు వుండటంవల్ల జాగ్రత్తగావుండండి. స్పెక్యులేషన్ సామాన్యం

తుల

(చిత్త 3, 4 పా. స్వాతి విశాఖ 1, 2, 3 పా.)

ఈవారము గురు బుధ శుక్రులు అనుకూలురు. వారం ప్రారంభంనుండి అర్థికంగా కొంచెం అనుకూలంగానే వుంటుంది. వృత్తి వుద్యోగ వ్యవహారాల్లో ఎటువంటిపత్తిడులున్నా మీ పేరు ప్రతిష్టలకు భంగంఏమీ రాదు. రాజకీయ రంగాల్లో వ్యవహరించే వారికి మంచికాలం. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు బాగానే వుంటాయి. కాని ఖర్చు బాగా పెరుగుతుంది. లాభ ప్రయాణాలుంటవి. కుటుంబ సౌఖ్యం బాగానేవుంటుంది. చేసే ప్రయత్నాలన్నీ సుముఖంగా నిధానంగా పూర్తి అవుతాయి. స్పెక్యులేషన్ భిన్నంది.

వృశ్చికం

(విశాఖ 4 పా. అనూరాధ జ్యేష్ట)

ఈవారము శుక్ర రాహువులు అనుకూలురు. మీ గ్రహస్థితి మీకు తీవ్ర ఆందోళన కగిలించి కొంత మనస్సును వేధిస్తుంది. ఒర్పుతో గమనించినట్లయితే మీకు ప్రత్యక్షంగా జరిగే ఇబ్బందులు ఏమీ వుండవు. శత్రువులు మీ పేరు ప్రతిష్టలు కలుషితం చేయాలనుకున్నా మీ కీర్తి మీకు వచ్చే మాన మధ్యనుండి క్రమేపి పెరుగుతుందిగాని తగ్గదు. వృత్తి వుద్యోగాల్లో పరిస్థితి వచ్చే మాసమునుండి క్రమేపి వృద్ధిలో వుంటుంది. కుటుంబ ఆరోగ్యాలపట్ల శ్రద్ధ చాలా అవసరం. ప్రయాణాలుల యందు ప్రసంగాల యందు తొందరలు ఎంతమాత్రం పనికిరావు. భయాందోళనలుండినా ధైర్యం వహించండి. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా)

ఈవారము శుక్ర శని, కుజులు అనుకూలురు. మీ సమస్యలు ఏవి వున్నా పరిష్కరించటానికి భగవంతునివలె ప్రత్యక్షమయ్యే బంధు మిత్రులు తటస్థ మవుతారు సమయానికి అదుకుని మీ పనులు సక్రమంగా నిర్వహించి పెడతారు. సంఘంలో కీర్తి ప్రతిష్టలు బాగానే వుంటవి. మధ్య మధ్య కుటుంబ ఆనారోగ్యాలు వుంటవి. వ్యాపార ఉద్యోగులకు ఆదాయాలు బాగానే వుంటవి. ఆర్థిక పత్తిడులున్నా భయపడ వలసిన పని లేదు. శుభకార్యాలోచన లుంటవి ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మకరం

ఉత్తరాషాఢ 2,3,4 పా, శ్రవణం ధనిష్ట 1, 2 పా

ఈవారము గురు రవి బుధ శుక్రులు అనుకూలురు. మీ వృత్తి వుద్యోగాల్లో అనుకూల వాతావరణం బాగా వుంటుంది. నూతన వృత్తులు చేపట్టడం గాని ఉద్యోగ ప్రయత్నాలు గాని ఫలించే సమయం. దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. లాభిస్తుంది. జాయింటు వ్యాపారాలు చేసే వారికి లాభాలు బాగా వస్తవి. అధికారవర్గ ప్రావకంవల్ల బాగా ధం పొందగలరు. కళా సాహిత్య రాజకీయ రంగాల్లో మీరు చేసే కృషిరాణించి పేరు తెచ్చుకుంటారు. పదుగురి మన్ననలను పొందగలరు. స్పెక్యులేషన్‌లాభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా)

ఈవారము రవి బుధ కేతువులు అనుకూలురు. గ్రహసంకూలత తక్కువయినపుడు మానవ ప్రయత్నాలు ఎంతవరకు ఉపయోగపడుతుందో తెల్సుకొనటానికి చతుర్థంలో శని వున్నందున గురు వీక్షణకూడా వున్నందున కుటుంబంలో సమస్యలు నానాటికి పెరిగి కొంత అశాంతికి కారణమవుతుంది. వచ్చే మాసమునుండి గురువు లాభానికి వస్తాడు. మీ కృషి అప్పటి నుండి కొంత శ్రమతో ఫలితాలు అందుకొనగలరు. వృత్తి వుద్యోగాల్లో అడుగడుగునా ఆటంకా లుండి క్రమంగా తొలగించుకొని మీకు సుతగినా మీ గమ్యస్థానానికి చేరుకుంటారు. మంచి అవకాశముంటుంది. మీ బట్టి వాటిని ఉపయోగించుకొని సాగిపోవలసి వుంటుంది. ధైర్యగమ్యం చేరగలరు. ఆదాయాలు ఖర్చు బాగా పెరుగుతుంది. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం

(పూర్వాభాద్ర 4, పా ఉత్తరాభాద్ర రేవతి

ఈవారము గురు శుక్ర శని రాహువులు అనుకూలురు. గతవారం కన్న ఈవారము గ్రహస్థితి మీ ఆర్థిక పరిస్థితిని కొంత మెరుగు పరుస్తుంది కానవసిన పైకం పుట్టి మీ పనులు సక్రమంగా జరుగుతవి. కళా సాహిత్య రాజకీయ రంగాల్లో పాల్గొంటారు పేరు ప్రతిష్టలు గౌరవాలు బాగా లభిస్తవి. చేసే కృషి రాణిస్తుంది. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు క్రమేపీ బాగుంటుంది. నిరుద్యోగులు ఉద్యోగులవుతారు. నూతనపెట్టుబడులు పెట్టి వ్యాపారాలు సాగించుకునే కాలం. దూర ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

—శ్రీ ఆ. అలంరాజు

గోవాలకృష్ణమూర్తి

తారాబలం-చంద్రబలం

నవంబరు 14వతేదీ ఆదివారంనుంచి నవంబరు 20 వరకు

వారంవారం ఆకాశవాణి

[అక్టోబరు 31వ తేదీనుంచి నవంబరు 6 వ తేదీవరకు]

నాలాకాలానికి ఒకసారి "యువవాణి" కార్యక్రమం వినే కుటుంబాలతో మొన్న రేవు తేదీ కాబోలు ఉదయం హైదరాబాద్ 'బి' కార్యక్రమాలు విన్నాను. అది 'రేడియో కళాశాల'' కార్యక్రమం. చరిత్రపాఠం. సుమారు 20 25 నిముషాలపాటు గుక్క తిప్పకుండ ఒక చరిత్రాంశాన్ని గురించిన వ్యాసాన్ని చదివేశారు. ఆ చరిత్ర అధ్యాపకులు కాబోలు. ఈ విషయాన్ని కొనులో అంటే ఒక నలభై అయిదు నిముషాలలోనో గంటలోనో యింకా విశదంగా మధ్య మధ్య వివరణలడుగుతూ వాటికి సమాధానాల చెప్పుతూ యింతకంటే తప్పకుండ ఎక్కువ ఆకర్షణీయంగా చెప్పవుంటారు. అటువంటి అప్పుడు యీ రేడియో పాఠంవల్ల సాధించిన ప్రత్యేక లాభంఏమిటి? అదే కొనుపాటం అనే సంవత్సరాలు అనే యుద్ధాలూ రాజులూ అంటే చెప్పడంవల్ల లాభం ఏమిటి? అందులోనూ క్లాసులో అయితే ఉపాధ్యాయులు లేక అధ్యాపకులు ఎదురుగా ఉన్నారనే తృప్తి అర్థంకానిచోట్ల వికదీకరించమని అడగడానికి ఒక అవకాశం ఉంటాయి. అవేవీ లేని రేడియోకళాశాల కార్యక్రమం అదీ విషయాన్ని అమాత్రం కూడా తృప్తికరంగాలేని పరిస్థితులలో నిర్వహించి ప్రయోజనం ఏమిటి? చెప్పే విషయంలో ప్రత్యేకత ఏమీలేదు. అదే విషయం చెప్పే విధానంలో ప్రత్యేకత ఏమీలేదు. వ్యాసాన్ని చదవడమే అయినంటే పరిస్థితులలో అదికంగా సాధించినదేమీ లేకపోగా, క్లాసులో ఉన్న నడుపాయాలుకూడా లేవు. ఈవిషయంలో రేడియో అధికారులు కొంచెం పునరాలోచన చేయడం అవసరం. ఒకటి క్లాసు పాఠమే యిక్కడ తిరిగి వర్ణించడం అవసరమా? ఆ విషయాన్నే యింకొక రీతిగా చరిత్ర తేలిక పుట్టి మాత్రమే కాదనీ, అది ఒక జాతియొక్క పర్వతోముఖ పాంచ్యతిక సాంఘిక పరిణామమనీ, వివరించే రీతిగా చెప్పడం వాంచనీయంకాదా? అలాగే యితర విషయాలను చర్చించేటప్పుడు కూడా, వాటిని శుద్ధ క్లాసు పాఠాలమాదిరిగా కంటే, యింకా విస్తృతమయిన పర్వతోముఖ పరిణామంలో భాగంగా వివరించడం ఎంతో అవసరం. అప్పుడు మన చదువు "పరిక్షల చదువుగా కాకుండా నిజమయిన విద్యగా రూపొందడానికి అవకాశం ఉంది. అంతేకాకుండా పక్షల నెన్నో కనీసపక్షం వారి వాసకరీతిని కూడా — గుర్తించుకోవడం అవసరం "యాంత్రికంగా" ఒక చారిత్రక వ్యాసాన్ని చదవడం రేడియో ప్రసారం కాజాలదు.

ఈ "యువవాణి" కార్యక్రమ భాగం గానే ఒక పరిచయ కార్యక్రమం కూడా విన్నాను. చాలాసేపటివరగా ఉంది. వేనిన ప్రశ్న లో, యిచ్చిన సమాధానాలకి ఎక్కడా సంబంధం కాకపోవడం. అడిగిన ప్రశ్న ఒకటి యిచ్చిన సమాధానం ఒకటి వేసిన ప్రశ్నలు కూడా ఏమంత ఆసక్తికరమైనవిగా తోచ లేదు. ఈరేడియో కార్యక్రమాలకు ఉండకపోవడంలో ఆశ్చర్యం లేదు కాని, వారికి సరి అయిన మార్గం చూపవలసిన బాధ్యత రేడియో వారిదికాదా? లేక "యువవాణి" కార్యక్రమాలలో అటి నిర్దేశన, సలహా సహాయాలు కూడావా? నిజానికి, యీ "యువవాణి" కార్యక్రమాలలో పాలా నే యువతీ యువకులలో, మంచికలా కారులున్నారు. బయటపడుతున్నారు. వారికి కావలసినది కొంచం శిక్షణ, పర్యవేక్షణ. అవే కనకపోతే వారిలో గుప్తంగా "సూచి విన్యాసములు లేని వజ్రాల"లా, మరుగుపడి ఉన్న కళాకారులు ఎందరో భయట పడతారు. అంటే యీ ప్రయత్నం జరగాలి. ఇందుకు రేడియోవారు పూనుకోవాలి. లేనినాడు, యువకులే యితరత్రా లభ్యమయ్యే అభిజ్ఞాల సలహా సంప్రదింపులనూ శిక్షణనూ లభింపజేసుకోవాలి.

ఇంకొక్క కార్యక్రమాన్ని గురించి అది, 5 వ తేదీనే, రాత్రి 9—15 గంటలకు ప్రసారమయిన సంగీత చర్చా కార్యక్రమం సంగీతంలో సాహిత్య ప్రాధాన్యమునుగురించి శ్రీ పురుషోత్తమన్ గారు ముచ్చటించారు. అంతేకాకుండా వెనుకటి తరంలోని విద్వాంసులు యీ విషయాన్ని ఏమరకుండా, ఏవిధంగా ఒప్పించేవారో కూడా కొన్ని ఉదాహరణలిచ్చి వివరించారు. మంచి కార్యక్రమం. అంతేకాదు. చాలా ముఖ్యమైన విషయము. తెలుగు గడ్డలోని తెలుగు కేంద్రం నుంచి తెలుగు గాయకులచే ప్రసారం చేయబడుతూ ఉన్న తెలుగు పాటలలో, సాహిత్యాన్ని సరి అయిన రీతిని ప్రస్ఫుటం చేయక పోతే అది శోచనీయమైన పరిస్థితి. ఈవిషయంలో ఒక ఉద్యమం కేవదీయడం అవసరమేమో అనిపిస్తుంది. సాహిత్యానికి ప్రాధాన్యత యిస్తూ, సంగీతాన్ని, అయినా, చిన్న చూపుతో చూడమని చేవనను. రెంటికీ కూడా వ్యాయం చేకూర్చుమంటాను. "అది వీలు కాదన్న'' వాదనను నేను ఏమాత్రంమాత్రమూ అంగీకరించను. వీలుచేయాలి. చేయవీలుంది. ఈ సందర్భంలో శ్రీ పురుషోత్తమన్‌గారుయింకా కొన్ని ఉదాహరణలు యిచ్చి ఉండవలసింది. పెద్ద పెద్ద విద్వాంసుల తరగతిలో చేరిన వారు కూడా యీవ